# పిల్లి-ఎలుక కథ

- జయంపు కృష్ణ

**పిల్లులకు ఎలుకలపై ఎందుకంత పగ? ఎలుకల్ని పిల్లులు ఎందుకలా తరిమి తరిమి చంపుతాయి? ఈ కథ అందుకు సమాధానం?**

— — —

కొన్ని వేల సంవత్సరాల క్రితం-

చైనాదేశ జేడీ చక్రవర్తి ఆసక్తికరమైన ఒక చిత్రం చేశాడు.

జంతువులకు పరుగుపందెం పోటీ ఏర్పాటు చేశాడు. ఈ పోటీల్లో విజేతలయ్యే మొదటి పన్నెండు జంతువులపేర్లు సంవత్సరంలోని రాశిచక్రానికి పెడతానని ప్రకటించాడు. అలా చరిత్రలో వాటిస్థానం సుస్థిరం అవుతుందని తెలిపాడు. జంతువులన్నీ పోటీకి సన్నద్ధమవుతున్నాయి. అరమరికలు లేకుండా ఒకే చోట నివశించే ఓ పిల్లి ఎలుక-ఒక ఎద్దును ఆశ్రయించాయి. తాము కూడా ఈ పోటీల్లో పాల్గొనాలని, తమను ఆపోటీలకు



తప్పకుండా తీసుకెళ్ళాలని ప్రాధేయపడ్డాయి. సరేనని హామీయిచ్చింది ఎద్దు.

— — —

పోటీరోజు వచ్చింది-

ఉదయాన్నే ఎద్దువెళ్ళి, పిల్లిని ఎలుకను నిద్రలేపింది. బయలు దేరమని హెచ్చరించింది. అయినా అవి నిద్రలేవలేదు. గాఢనిద్ర నుంచి తేరుకోలేదు. వాటిని వదిలిపెట్టి వెళ్ళడం యిష్టంలేక ఎద్దు-నిద్రపోతున్న వాటిని-తన వీపుమీద ఎక్కించుకుని, పోటీలో పరుగెత్తసాగింది-మిగిలిన జంతువులతోపాటు. అలా ఎద్దు ఓ నదిని ఈదుతూ, దాటుతోంది మహావేగంగా. ఆనదిని దాటితేచాలు గెలుపు పాయింట్ వచ్చేస్తుంది. అన్ని జంతువులకన్నా ఎద్దేముందుంది. అప్పుడు మెలుకువ వచ్చింది ఎలుకకు. అటుచూసింది. విషయం అర్థంచేసుకుంది. ఇటు చూసింది. పిల్లియింకా నిద్రలోనే జోగుతోంది. పిల్లిమేలుకున్నదంటే యిక తన గెలుపు ప్రశ్నేలేదని దానికి తెలుసు. వెంటనే తన దురాలోచన అమలు పరిచింది. నిద్ర బోతున్న పిల్లిని దభాలున నీళ్ళలోకి తోసేసింది.

ఎద్దు ఈలోపల నదిని దాటేసింది. గెలుపు పాయింట్ చేరువయింది. ఎలుక అమాంతం ఎద్దువీపుమీద నుంచి గెలుపు పాయింట్ పైకి దూకేసింది. గెలుపొందిన జంతువులలో మొదటిస్థానం ఎలుకకు అలా దక్కింది. రెండోస్థానం ఎద్దుకు వచ్చింది.

నదిలో ఈదుకొస్తున్న జంతువుల వీపులమీద. మోసపూరితంగా.

(తరువాయి భాగం 53వ పేజీలో)

అణచివేసి తన చెప్పుచేతుల్లో ఉంచుకొని తనకు ఎదురు లేనట్లుగా చేసుకోవడానికి రైతుల బతుకుల్ని పీల్చిపిప్పి చేసి వెతలపాలు చేస్తున్నాడు దుర్మార్గుడైన దేశ్‌ముఖ్.

**రైతు చైతన్యం :** బందగీని చంపించడం, రైతుల్ని చాలా హీనంగా చూస్తూ వారి బతుకు ఆధారమైన వారి పొలాల్ని బలవంతంగా లాక్కోవడం మొదలైన అనేక రకాల దేశ్‌ముఖ్ నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా, రైతుల ఐక్యతను చాటే విధంగా రైతులు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కుల, మతాలకు అతీతంగా 'రైతుకులం'గా భావించి రైతులు, కూలీలు అందులో సభ్యులుగా చేరారు. తమ సాధారణ జీవితానికి ఆటంకం కలిగించే ఎవరినైనా ఎదిరిస్తామంటూ ప్రతిజ్ఞచేశారు. తమ భూములను తాము సాధిస్తామంటూ శపథం చేశారు. ఆ ప్రయత్నంలో భాగంగానే దేశ్‌ముఖ్ జగన్నాథరెడ్డిని అందరూ కలిసి ఎదిరించారు. ఫలితం వీరారెడ్డి జైలు పాలయ్యాడు. సీతా, దాదాలు బలికాబడ్డారు. అయినప్పటికీ ధైర్యం కోల్పోకుండా, ప్రయత్నం సడలిపోకుండా సీత, దాదాలకు సమాధులు కట్టి ఒక్కతాటిపై నిలబడ్డారు. 'మా భూమి మాక్కావాలి, దున్నేవాడిదే భూమి' అని ఎలుగెత్తి చాటిన రైతుల ఐక్యతా బలానికి దేశ్‌ముఖ్ పట్నంపారిపోవడం, అతని తొత్తైన పట్వారీ లాంటి వాళ్ళు గ్రామ బహిష్కరణకు గురికావడం-రైతుల సంఘటిత శక్తిని ప్రబలంగా చాటుతోంది.

రైతులపై అమానుషంగా ప్రవర్తించి తమ అధికార జులుంని ప్రదర్శించే దేశ్‌ముఖ్‌లాంటి వాళ్ళను తరిమి తరిమి కొట్టి వారు బలవంతంగా ఆక్రమించిన తమ భూములను వాళ్ళపై బలవంతంగా తిరగబడి సాధించి 'మాభూమి' అంటూ నినదించిన రైతుల చైతన్య గళమే 'మాభూమి' నాటకం. గొంతెత్తి మాట్లాడటానికి కూడా ధైర్యం చాలని రైతులు తిరగబడి, ప్రాణాలర్పించి, తమ పొలాలను తామే సాధించుకొనే స్థాయిలోకి చైతన్యాన్ని తీసుకువచ్చిన రచయితలు గొప్ప సంఘ సంస్కర్తలే. ఈ సంఘసంస్కరణను సహించలేని, జమీందార్ల పై తిరుగుబాటును ఉపేక్షించలేని, ప్రజాచైతన్యాన్ని భరించలేని నైజాం ప్రభుత్వం ఈ నాటకంపై నిషేధాజ్ఞలు జారీ చేసి ప్రదర్శనలను బలవంతంగా ఆపుచేయించింది.

"'మాభూమి' నాటకం ప్రజల్లో అసమర్థతను పారద్రోలి తెలంగాణాలో ఒక విప్లవజ్యోతిని వెలిగించుతోంది. ఆంధ్ర నాటకరంగంలో ఒక కొత్త శకం ప్రారంభమయింది." అని ప్రముఖ నాటక కర్త కొప్పరపు సుబ్బారావు అన్న మాటలు అక్షర సత్యాలు. ★

---

# ఋణా ఋణం

కాలిపోతున్నాం - బూడిదగా మారిపోతున్నాం
మాటల్లో చెప్పలేని చీకట్లో పొర్లాడుతున్నాం
సవాలక్ష ప్రశ్నల బాణాలు
ఆకాశంలో మాయమైపోయి
మాట దగా - మనసు దగా
మనిషి దగాగా మిగిలిపోతున్నాం !
రూపు, రంగు, గుణం
అప్పుల్లో కరిగిపోయి
ఆరాటం లోంచి పోరాటంగా రగిలిపోతున్నాం!
తాత్కాలికంగా ధగ ధగలాడే అప్పులు
వాస్తవికంగా భగభగలుగా మారి
నిస్తేజ జీవిత వలయంలో
ఋణా ఋణంగా పరిభ్రమిస్తున్నాం !

**- వి. సూర్యారావు**

(45 వ పేజీ తరువాయి)



# పిల్లి ఎలుక కథ

**- జయంపు కృష్ణ**

అడ్డగోలుగా పరిగెత్తుకొచ్చిన పులికి మూడోస్థానం దక్కింది. మిగిలిన స్థానాలు కుందేలు, డ్రాగన్ పాము, గుర్రం, మేక, కోతి, డేగ, కుక్క మరియు పంది కైవసంచేసుకున్నాయి వరసగా-పిల్లికి మాత్రం ఆవిధంగా చైనాదేశపు రాశిచక్రంలో స్థానం పోగొట్టుకో వలసివచ్చింది.

అందుకే-తమజాతికి జరిగిన మోసానికి-పిల్లులకు ఎలుకలంటే కసి, కోపం, పగ. ఆనాటి నుండి ఈ నాటివరకు ఎలుక కనిపిస్తే చాలు పిల్లులు తరుముతుంటాయి. వెంటాడి, వేటాడి చంపుతాయి. కరకరా నమిలేస్తాయి.

(ఓ చైనాకథ ఆధారంగా)